ఇంటింటికీ తిరంగా

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 10: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇంటింటికీ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్‌లో మహాత్మగాంధీ విగ్రహాన్ని శుభ్రం చేసి పూలమాలలు వేశారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. నాయకులు ఆకుల రాము, విఠలేశ్, లోకేశ్, సత్యనారాయణ, వరప్రసాద్, ఆంజనేయులు, ప్రవీణ్, సన్నీ, హారుల్ ఉన్నారు.

కుంభాకార దర్పణం ఏర్పాటు

శివ్వంపేట, ఆగస్టు 10: మండలంలోని ఉసిరికపల్లి గ్రామ ప్రవేశం ప్రధాన మూలమలుపు వద్ద కుంభాకార దర్పణాన్ని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూలమలుపు వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ఇది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు భాస్కర్, రమేశ్, వెంకటేశ్, మల్లేశ్, కృష్ణ, దుర్గాప్రసాద్, మారుతి, ప్రవీణ్, మహేశ్‌గౌడ్, మధుగౌడ్ తదితరులు ఉన్నారు.

భక్తులకు అన్నదానం

శివ్వంపేట, ఆగస్టు 10: మండలంలోని చిన్నగొట్టిముక్ల పంచాయతీలో గల చాకరి మెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి ఆలయంలో ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వ్రతాలు, చందనాభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. శివ్వంపేటకు చెందిన స్వర్గీయ సత్యాగౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు అన్నదానం చేశారు. ఈవో సార శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్, నర్సింలుగౌడ్, ప్రధాన అర్చకుడు దేవదత్తుశర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో, ట్యాంకర్ ఢీకొని నలుగురికి గాయాలు

అల్లాదుర్గం, ఆగస్టు 10: ఆటో, ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలైన ఘటన 161వ జాతీయ రహదారి బొడ్మట్‌పల్లి వద్ద శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేట వైపు నుంచి వస్తున్న ఆటో 161వ జాతీయ రహదారిపై ఉన్న చెట్లకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌కు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆటో ట్యాంకర్ కిందకు చొచ్చుకుపోయింది. ప్రమాదంలో మొక్కలకు నీళ్లు పడుతున్న శ్రీనివాస్, ఆటో డ్రైవర్ రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో కూర్చున్న మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో

పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్.

ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.

NT- 332617

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండ

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట, ఆగస్టు 10: బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం చేగుంట, నార్సింగి మండలాలకు చెందిన చేగుంట, పోలంపల్లి, అనంతసాగర్, పెద్దశివునూర్, చందాయిపేట, గొల్లపల్లి, రుక్మాపూర్, వడియారం, వివిధ గ్రామాలకు చెందిన వారు అనారోగ్యంతో, రోడ్డు ప్రమాదంలో గాయ పడి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దవాఖాన ఖర్చుల కోసం దుబ్బాక ఎమెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి దరఖాస్తులు చేసుకోగా 20 మందికి, రూ.10 లక్షలకు పైనా మంజూరైన చెక్కులను చేగుంటలోని ఐబీ గెస్ట్‌హౌస్‌లో బాధిత కుటుంబాలకు శనివారం అందజేశారు.

దశ దిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

చేగుంట మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్ తండ్రి సుదర్శన్ మృతి చెందాడు. శనివారం చేగుంటలోని ఆయన నివాసంలో నిర్వహించిన దశదిన కర్మలో



బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

చేగుంటలో మంచికట్ల సుదర్శన్ దశదిన కర్మలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో చేగుంట, నార్సింగి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, మైలరాం బాబు, మాజీ జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, నాయిని రాజ్‌గోపాల్, పట్టణ శాఖ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, నాయకులు విశ్వేశ్వర్, సోమ సత్యనారాయణ, దశరథ్, జర్నల్‌సింగ్, వాజీద్, నరోత్తంరెడ్డి, డిష్‌రాజు, శ్రీకాంత్ తదితరులున్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం

- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఆగస్టు10: ర్యాగింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రటకటనలో తెలిపారు. పాఠశాల, కళాశాలలో ర్యాగింగ్ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో యాంటి ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కళాశాలలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని, విద్యార్థుల ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించేలా ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలబడొద్దని హితువు పలికారు. ర్యాగింగ్‌కు పాల్పడితే వారి వివరాలను డయల్ 100కు తెలుపాలన్నారు.

మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. ర్యాగింగ్ చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని, తల్లిదండ్రులు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.

తూప్రాన్, మనోహరాబాద్‌లో..

తూప్రాన్/మనోహరాబాద్, ఆగస్టు 10: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం తూప్రాన్, మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. డయల్ 100 ఫోన్ కాల్ రాగానే వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ రంగ కృష్ణ, ఎస్సై శివానందం, మనోహరాబాద్ ఎస్సై సుభాష్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

పాఠశాలలు శుభ్రంగా ఉండాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో చెత్తా చెదారాన్ని తొలిగిస్తున్న పారిశుధ్య కార్మికులు

రామాయంపేట, ఆగస్టు 10: ప్రభుత్వ పాఠశాలలు శుభ్రంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్‌లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పారిశుధ్య కార్మికులతో పిచ్చి మొక్కలు, గడ్డిని తొలిగింపజేశారు. పురపాలికలోని గొల్పర్తి, కోమటిపల్లి, గిరిజన తండాల్లో పారిశుధ్య సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, కమిషనర్ దేవేందర్, కౌన్సిలర్లు నాగరాజు, యాదగిరి, అనిల్, రాధాభవాని, జయరాజు, మల్యాల కవిత, చిలుక గంగాధర్, సుందర్‌సింగ్ ఉన్నారు.

జ్వరం వస్తే నిర్లక్ష్యం చెయ్యొద్దు

జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలుపాలని ఏఎన్ఎంలు అనిత, యశోద, లక్ష్మి తెలిపారు. శనివారం పట్టణంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు అడిగి రికార్డుల్లో నమోదు చేసుకున్నారు.

రామలింగేశ్వర విగ్రహం ఊరేగింపు

రామలింగేశ్వర స్వామి విగ్రహాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

చిలిపిచెడ్, ఆగస్టు 10: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని మండలంలోని చండూర్‌లో రామలింగేశ్వరస్వామి విగ్రహాన్ని శనివారం ఊరేగించారు. మంజీరా నదిలో వెలిసిన గంగమ్మదేవి విగ్రహం వద్ద జలాభిషేకం చేశారు. ఆయన ప్రధాన అర్చకుడు మురళీధర్‌శర్మ మాట్లాడుతూ ఏటా శ్రావణమాస మొదటి వారం రామలింగేశ్వర స్వామి విగ్రహాన్ని గంగ జలాభిషేకం కోసం మంజీరా నది వరకూ ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నారి స్వామి, గ్రామస్తులు రాంరెడ్డి, మహేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని నిరూపిస్తే దేనికైనా సిద్ధం

- నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు
- టెక్మాల్ పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి

అల్లాదుర్గం, ఆగస్టు 10: రాజకీయ కక్ష సాధింపులో భాగంగా నిరాధారమైన అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, నిరూపిస్తే దేనికైనా సిద్ధమని టేక్మాల్ సొసైటీ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన టేక్మాల్‌లో మీడియాతో మాట్లాడుతూ తాను అభివృద్ధి చేశాను తప్ప అవినీతికి పాల్పడలేదన్నారు. అవిశ్వాసం పెట్టి అభాసుపాలైన పాలకవర్గ సభ్యుల అవినీతి ఆరోపణలను ఆయన ఖండించారు. కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసి జిల్లాలో ఉత్తమ సొసైటీగా అవార్డు తీసుకున్నానన్నారు. టేక్మాల్‌కు చెందిన రైతులు గతంలో సొసైటీకి 2.12 ఎకరాల స్థలాన్ని దానంగా ఇచ్చారన్నారు. అప్పటి ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సహకారంతో రెండోసారి చైర్మన్ అయ్యానన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో పాలకవర్గంలోని కొందరు ప్లేటు ఫిరాయించి, తనపై అవిశ్వాసం పెట్టారన్నారు. వారు విఫలం కావడంతో అవినీతి ఆరోపణలకు తెరతీశారన్నారు. పెట్రోల్ బంకు నిర్మాణానికి రూ.23 లక్షలు ఖర్చు చేస్తే రూ.30 లక్షల అవినీతి ఎలా జరుగుతుందన్నారు. అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే రైతుల సమక్షంలో రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఆరోణలు నిరూపించకపోతే వారు ముక్కు నేలకు రాసి, క్షమాపణలు చెప్పాలన్నారు. అధికార పార్టీ, అధికారులపై ఒత్తిడితో అవిశ్వాసం వీగిందా, నెగ్గిందా కూడా చెప్పలేని దుస్థితిలో ఉన్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప ఎద్దేవా చేశారు. సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ వెంకయ్య, డైరెక్టర్లు కిషన్, శ్రీశైలం, బీఆర్ఎస్ జిల్లా యూత్ కార్యదర్శి నాయికోటి భాస్కర్, నాయకులు సిద్ధయ్య, చింతా రవి, గోవిందా చారి, సలీం, సుధాకర్, యాదయ్య, సాయిలు, మహేందర్, సత్యం, సలావోద్దీన్ ఉన్నారు.

విద్యారంగానికి నిధులు పెంచాలి

నర్సాపూర్‌లో యూటీఎఫ్ జెండాను ఎగురవేస్తున్న సంఘ సభ్యులు

నర్సాపూర్, ఆగస్టు 10: విద్యారంగానికి మరిన్ని నిధులు పెంచి పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. శనివారం యూటీఎఫ్ 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా నర్సాపూర్‌లోని ఎంఈవో కార్యాలయంలో ఉద్యమ పతాకాన్ని డాక్టర్ చత్రునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీఎస్‌పీ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన 5 డీఏలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ 30 శాతం ఫిట్‌మెంట్‌తో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవి, నాగుల్‌మీరా, తిరుపతి, వసురాం, కనకరాజు, రాములు, ముకుందరావు, రవిరాజు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

అస్సెట్ రికవరీ శాఖ

249/3RT, మొదటి అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత-కమ్ తనఖాదారు పేరు మరియు చిరునామా: 1. శ్రీ చైతన్య ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహిస్తున్న వారు దాని మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ వనపర్తి వెంకటేశం, సర్వే నెం.268, మసాయిపేట్‌గ్రామం, ఎల్లుర్తి మండలం, మెదక్ జిల్లా-502255, పార్ట్‌నర్స్ కమ్ తనఖాదారులు: మేనేజింగ్ పార్ట్‌నర్: **2. శ్రీ వనపర్తి వెంకటేశం తండ్రి శ్రీ రామ చంద్రయ్య, నివాసం:** ఇం.నెం.1-3-71/9/1, భారత్ గ్యాస్ ఎదురుగా, ఫతేనగర్, మెదక్ టౌన్ జిల్లా మెదక్, టిఎస్-502110, **3. శ్రీ నాచారం రమేష్ తండ్రి శ్రీ వెంకట కృష్ణ నివాసం:** ఇం.నెం.2-5-40, బిగ్ బజార్ లొకాలిటి, మెదక్ టౌన్ మరియు జిల్లా-502110, **4. శ్రీ యర్రమల్లి సుధాకర్ తండ్రి శ్రీ అంజయ్య, నివాసం:** ఇం.నెం.3-8-12, బస గడ్డ లొకాలిటి, మెదక్ టౌన్ మరియు జిల్లా, టిఎస్-502110.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **30.06.2024 నాటికి రూ. 4,71,84,122.80 పై. మరియు తదుపరి పడ్డే. వ్యయాలు మరియు ఖర్చులు.**

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఆస్తి 1. మసాయిపేట్ గ్రామం, ఎల్లుర్తి మండలం, మెదక్ జిల్లా-502335 వద్ద గల, 1.30 ఎకరాలు విస్తీర్ణం సర్వే నెం.268లో శ్రీ చైతన్య ఇండస్ట్రీస్‌కు చెందిన ఫ్యాక్టరీ భూమి, ప్లాంట్ మరియు మెషినరీ, సరిహద్దులు: ఉత్తరం: చందాయిపేట్ రోడ్; దక్షిణం: సిహెచ్ సిద్దారాములు మరియు ఇతరుల వ్యవసాయ భూమి, తూర్పు: మానిక్ రెడ్డి వ్యవసాయ భూమి, పడమర: నెషనల్ హైవే రోడ్ నం.7,

రిజిస్టర్డ డీడ్ కన్వేయన్స్ 752/2008, తేదీ: 12.03.2008, ఎస్ఆర్ఓ మెదక్.

గూగుల్ కో-ఆర్డినేట్స్ : 17.911510, 78.463780

రిజర్వు ధర: రూ. 2,78,00,000/- బయానా: రూ. 27,80,000/- బిడ్ పెంపుదల రూ. 2,78,000/-

తేదీ: 06-08-2024 తదుపరి వివరాలు కొరకు సంప్రదించండి: **9000047286**

ఇ-వేలం తేదీ మరియు సమయం: 29-08-2024, మ॥ 12.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో).

బయానా డాఖలు కొరకు ఆఖరి తేదీ ఇ-వేలం సమయం వరకు

పై ఆస్తుల తనిఖీ తేదీ & సమయం: 21-08-2024న మ॥ 1.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య

మొబైల్ నం. మరియు చెల్లుబాటుగు ఇ-మెయిల్ ID ఉపయోగించి **https://ebkray.in** లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడింగ్ రూల్స్ కొరకు **https://ebkray.in** యొక్క హోం పేజీలో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ **ID support.ebkray@psballiance.com.** ఇ-వేలం అమ్మకం ప్రాసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలు చేసేముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు టెండరుదారు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆస్తిగేల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3**RT,** 1వ అంతస్తు మెయిన్ రోడ్డు **SR** నగర్, హైదరాబాద్ - 500038, తెలంగాణ. మొబైల్ నం. 9849128898/ 7702398606/ 9987321173.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

ప్రదేశం: హైదరాబాద్ **అధీకృత అధికారి,**
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 10: ఓపెన్ స్కూల్‌లో సెప్టెంబర్ 8వ తేదీ వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని సెంటర్ కో ఆర్డినేటర్ నాగులు మీరా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ వారి కోసం 2024-25 సంవత్సరానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హవేళి ఘనపూర్ మండలంలోని బూరుగుపల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం తెలిపారు. వివరాలకు 9490242898 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా మాజీ జడ్జి శివశంకర్ జయంతి

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 10: మాజీ కేంద్రమంత్రి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి శివశంకర్ 95వ జయంతిని మెదక్ మున్నూరుకాపు సంఘంలో శనివారం నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బట్టి జగపతి, జిల్లా అధ్యక్షుడు ఉదయ్, నాయకులు బండ నారాయణ, వీర్‌కుమార్, మహిపాల్, యాదగిరి, గట్టేశ్, నర్సింలు, శివ, వినోద్, అవినాశ్ తదితరులు నివాళులర్పించారు.

ఏడుపాయల ఆలయంలో చోరీ

హుండీలను పరిశీలిస్తున్న ఎస్సై

సీసీ కెమోరాలో రికార్డైన చోరీ

- రెండు హుండీలు ధ్వంసం

పాపన్నపేట, ఆగస్టు 10: పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. రెండు హుండీలు ఎత్తుకెళ్లి ధ్వంసం చేసి అందులోని నగదు, వెండి, బంగారు కానుకలను ఎత్తుకెళ్లారు. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏడుపాయల వన దుర్గామాత ఆలయంలో శుక్రవారం రాత్రి 12.30 గంటల సమయంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆలయంలోని దక్షిణం వైపు నుంచి చొరబడ్డారు. మండపానికి ఉన్న గేటును ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు. మండపంలోని రెండు హుండీలు మునుపుట్టవైపు ఎత్తుకెళ్లారు. ఆలయానికి సుమారు పంద మీటర్ల దూరం తీసుకెళ్లి చెట్ల పొదల వద్ద ఉంచి హుండీల తాళాలు పగులకొట్టారు. వాటిలో ఉన్న నగదు, బంగారు వెండి కానులను ఎత్తుకెళ్లారు. ఘటనకు కొద్దిసేపు ముందే ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ ఏడుపాయలకు పెట్రోలింగ్ కోసం వెళ్లి, కార్యాలయం వద్ద సెక్యూరిటీని ఆలయం వద్ద ఉండకుండా ఇక్కడ ఏం చేస్తున్నారంటూ అప్రమత్తం చేశారు. దీనికి తోడు సెక్యూరిటీ వాళ్లు ఆలయం వద్ద ఉండకపోవడంతో, ముసుగు దొంగలు తమ పని తాము చేసుకెళ్లడం సులభతరమైంది. ఆలయంలో దొంగతనం జరిగిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. హుండీలో ఎంత సొమ్మున్నది, భక్తులు అమ్మవారికి సమర్పించిన కట్నకానుకలు ఎన్ని ఉన్నాయి అనే విషయం తెలియరాలేదు. ఆలయ ఉద్యోగి లక్ష్మీ నారాయణ ఫిర్యాదు మేరకు పాపన్నపేట ఎస్సై ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

మనోహరాబాద్, ఆగస్టు 10: సీఎం రిలీఫ్ ఫండ్‌లో 15 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మెదక్ మాజీ జడ్పీచైర్‌పర్సన్ హేమలతాగౌడ్ చెక్కులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ర్యాకల శేఖర్ గౌడ్ ఉన్నారు.

జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

రామాయంపేట, ఆగస్టు 10: పశువులు, జీవాలకు ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్నట్లు పశువైద్యులు శ్రీనివాస్, సుధాకర్ దేశ్‌ముఖ్ అన్నారు. శనివారం డీ.ధర్మారం గ్రామంలోని పశువుల దవాఖానలో పశువులు, దూడలు, గొర్లు, మేకలు సీజనల్ వ్యాధికి గురికాకుండా ఉండేందుకు బ్రూసెల్లోసిస్ టీకాలు వేశారు. నిజాంపేటలో పశువైద్యుడు సుధాకర్ దేశ్‌ముఖ్ పశువులు రోగాలకు గురికాకుండా చర్యలను చేపడుతున్నారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంటు రాజు, గోపాల మిత్ర యాదగిరి ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేసిన మాజీ ఎమ్మెల్యే

నిజాంపేట, ఆగస్టు 10: మండలంలోని రాంపూర్‌కు చెందిన నర్సింహాచారి నెల రోజుల నుంచి ఊపిరితిత్తుల సంబంధ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే రోహిత్‌రావు కృషితో మంజూరైన రూ.2.50 లక్షల ఎల్వోసీని హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు రాంపూర్ నాయకుడు లక్ష్మణ్‌కు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



చేగుంట, ఆగస్టు 10: మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఇటీవల మృతి చెందిన తుమ్మ బుచ్చమ్మ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, సాయికుమార్‌గౌడ్, రాజు, కర్నాల్‌పల్లి అధ్యక్షుడు లింగం, మధుసూదన్‌రెడ్డి, శేఖర్ గౌడ్, సునీల్‌రెడ్డి,